# జరుగుతున్నకథ

"స్వప్నా! ఈ పగలంతా నా ఒళ్ళు పొగలు సెగలు కక్కుతూనే ఉంది. రాత్రి నువ్విచ్చిన అనుభవం నన్ను నిలవనీయడం లేదు. ఆఫీసులో పని చెయ్యలేక పోయినాను. నాకు పిచ్చెక్కిపోతూంది.... నువ్వే నాకు కావాలి...." సాయంత్రం 4 గంటలవేళ ఆఫీసు పూర్తికాకముందే పర్మిషన్ తీసుకుని స్వప్న ఇంటి ముంగిట వాలిన ప్రశాంత్ తన బాధను ఏ కరువు పెడుతున్నాడామె ముందు. ఆమె చెయ్యి అతని చేతిలో నలిగి పోతూంది. ఇంకొక్క నిమిషమైతే ఆమెనట్లాగే ఎత్తుకుని బెడ్‌రూమ్‌లోకి తీసుకు వెళ్ళేట్లున్నాడు....

కాని, స్వప్న తన చేతిని అతని చేతిలో నుంచి లాగేసుకుంది. ఆమె గొంతులో కంగారు.... చేతుల్లో వణుకు, "ప్రశాంత్! నువ్వే వెళ్ళిపో, మావారు ఇప్పుడు క్యాంపునుంచి వచ్చేస్తున్నారు. పొద్దుట ఫోన్ చేశారు. ఆయన వచ్చే వేళైంది.... వెళ్ళిపో" ఆమె అభ్యర్థిస్తూంది.

"స్వప్నా! ప్లీజ్. ఒక్కసారి!...." అతను బతిమాలుతున్నాడు.

స్వప్న ఒళ్ళంతా చెమట పట్టింది. "ప్రశాంత్! వెంటనే వెళ్ళిపో, ఆయన ఏ నిమిషంలోనైనా రావచ్చు.... నీకే చెప్తోంది...."

నీరు కారిపోయినాడు ప్రశాంత్. "మళ్ళీ ఎప్పుడు?" అన్నాడు నిరాశగా లేచి నుంచుంటూ.

"నేను మీకు ఆఫీసుకు ఫోన్ చేస్తాను...." కాళ్ళీడ్చుకుంటూ బయటికి వచ్చాడు ప్రశాంత్.

స్వప్న శ్రీమంతుల ఇంటి ఇల్లాలు. ఆవిడ భర్త ఆఫీసు డ్యూటీలో నెలలో పదిహేను రోజులు క్యాంపుల్లో ఉంటాడు. అతను క్యాంపునుంచి వచ్చినా ఏదో అనారోగ్యమంటాడు. ఒళ్లు నొప్పులంటాడు. ఆమెను సుఖ పెట్టలేడు. ఆమెకు చాలా రాత్రులు అడవి కాచిన వెన్నెల రాత్రులే అవు తాయి. భర్తలేని సమయంలో కాలక్షేపానికి, యౌవనంలో ఉన్న శరీ రంలో వేడి చల్లార్చుకోడానికి ప్రశాంత్‌ని ఎంచుకుంది స్వప్న. ప్రస్తుతం ఈఆవిడంటే పిచ్చెక్కిపోయి వెంటపడుతున్నాడు ప్రశాంత్.

* * *

ప్రశాంత్‌కి ఇంకా పెళ్ళి కాలేదు. జీవితాన్ని బాగా అనుభవించాక పెళ్ళి చేసుకుందామన్న అభిప్రాయం ఉంది అతనికి.

స్వప్నకు, ప్రశాంత్‌కూ పరిచయం చాలా తమాషాగా జరిగింది. ప్రశాంత్ స్వప్న స్నేహితురాలింట్లో అద్దెకుండేవాడు. ఆమె ఇంటికి వెళ్ళి నప్పుడల్లా ప్రశాంత్ కనిపించేవాడు. ఇద్దరి కళ్ళూ పరిచయమై నవ్వు కునే వరకూ వచ్చింది. ఒకరోజు స్నేహితురాలింటికి వచ్చిన స్వప్నకి ఇంటికి తాళమే కనిపించింది. ఆదివారం మధ్యాహ్నం మ్యాట్నీకి వెళ్దా మనుకుని ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం వచ్చింది స్వప్న. వెళ్దా మని చెప్పి ఇట్లా చేసిందేమిటని ఆలోచిస్తూ వెనుతిరిగినపుడు చూసింది ప్రశాంత్‌ని. "మీ స్నేహితురాలు ఈ ఉత్తరం మీ కిమన్నారు." స్వప్న

ఆ ఉత్తరం అక్కడే నిలబడి చదువుతుంటే అన్నాడు. "అరె బయటే నిల బడ్డారు. లోపలికిరండి"

"ఫరవాలేదు" అంది మొహమాటంగా స్వప్న.

"చాలా ఎండగా ఉంది బయట. లోపలికి రండి ఇదీ మీ స్నేహితురాలి ఇల్లే. నేను కేవలం అద్దె కుంటున్నాను." ఆమెకు అతని చూపులే కాదు, మాటలు బాగా నచ్చాయి. మేడమీద గదివేపు నడిచింది. అక్కడ గదిలో ఒక మంచం తప్ప ఏమీలేదు. "సారీ మీరు కూర్చోవడానికి సరైన ఆసనం కూడా లేదు మంచంమీద కూర్చోండి" అన్నాడు.

ఆమె కూర్చుని ఉత్తరం చదివింది. ఆ తరువాత వెంటనే తల పట్టుకుని "అబ్బా" అంటూ మంచంమీద వాలిపోయింది. ప్రశాంత్ కలవరపడ్డాడు. ఏం చెయ్యాలో అర్థం కాలేదు. అనవసరంగా లోపలికి రమ్మన్నానే ఈవిడకేమైందో, ఇప్పుడేం చెయ్యాలి- అనుకుంటూ అసలు ఉత్తరంలో ఏముందో అనుకుంటూ ఆ కాగితం చదివాడు. అందులో చెప్పుకోతగ్గ బాధపడే అంశమేం లేదు.

"సారీ, స్వప్నా! సినిమాకు రాలేక పోతున్నాను. అనుకోకుండా మా బాబాయికి ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్లో చేర్పిస్తే చూడటానికి వెళ్ళాల్సి వచ్చింది. నువ్వు వెళ్ళదల్చుకుంటే టికెట్లు ఇందులోనే పెడుతున్నాను" అని ఉంది.

స్వప్న పడిపోవటానికి కారణం బోధపడలేదు. ఎండ కొట్టిందేమో

అనుకొని చల్లటినీళ్లు ఆమె మొహంమీద చల్లాడు. ఆమె కొంచెంకదిలి కళ్లు తెరిచింది. ప్రశాంత్‌ని మంచంమీద కూర్చోమని సంజ్ఞచేసింది. ప్రశాంత్ మంచం చివరన కూర్చున్నాడు.

స్వప్న అతనికి దగ్గరగా జరిగి అతని ఒళ్ళో తల పెట్టుకుని అతని చెయ్యి తన చేత్తో పట్టుకుంది. ఊహించని ఈ పరిణామానికి ప్రశాంత్ ఒక్క క్షణం నిర్ఘాంతపోయాడు. ఆమె స్పర్శ అతనికి కొత్తగా, అనిర్వచనీయంగా ఉంది. పెళ్ళి కాలేదు. స్త్రీ పొందుకూడా అనుభవంలేని ప్రశాంత్ ఏదోలాగా అయిపోయినాడు.

ఆమె ఒళ్ళు కాలిపోతూంది. కొంచెం కంగారు పడ్డాడు.

"ఏమండీ! మీ ఒళ్ళు కాలిపోతోంది. డాక్టర్ని పిలవమంటారా?" అన్నాడు ప్రశాంత్.

"అవసరం లేదు, డాక్టర్ ఇక్కడే ఉన్నాడు."

"ఎక్కడ?"

ఆ తరువాత ఆమె ప్రశాంత్‌ని మాట్లాడనివ్వలేదు. అతణ్ని పెనవేసుకుంది.

"ఏమిటిది?" కంగారుపడ్డాడు.

"గత పది రోజుల నుంచి నా ఒళ్లు ఇట్లా కాలిపోతూనే ఉంది. మీ కళ్లు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా పిచ్చెక్కిపోతోంది" అంది.

"అంటే?"

"సమయం వృథా చేయొద్దు. అవన్నీ తరువాత చెప్తా" అంటూ ప్రశాంత్‌ని స్వప్న తన కౌగిలిలో బిగించేసింది. అతనికి అనుభవంలేని ఆనందాన్ని ఆమె చవి చూపింది.

స్వప్న పరిచయాన్ని, మరపురాని ఆమె అందించిన అనుభవాలను ఆలోచిస్తూ కామంతో కాలిపోతూ అడుగులు ముందుకు వేస్తున్నాడు ప్రశాంత్.

"నమస్కారం సార్!" అన్న పిలుపుతో ఈ లోకంలోకి వచ్చాడు

ఎర్రటోపీని చూసి ఒక్క క్షణం ఉలిక్కి పడ్డాడు.

"ఏంసార్! నన్ను మర్చిపోయిండ్రా? మా బావమర్ది పనిమీద మీ ఆఫీసుకు వచ్చిన కదా!" అన్నాడు అప్పట్లో అతను ప్రశాంత్ దగ్గరికి వచ్చిన పరిచయాన్ని గుర్తు చేస్తూ.

ప్రశాంత్ గుండె కుదుట పడింది. "ఆఁ గుర్తొచ్చింది. డ్రెస్‌లో ఉంటే గుర్తు పట్టలేక పోయినాను" అన్నాడు.

"అవున్సార్ ఈ డ్రెస్సంతే. అవునూ మీరు, స్వప్నమ్మ బంగ్లా నుంచి వస్తున్నట్లున్నారు. ఆమె మీకు ఎరికేనా?" అన్నాడు ఆరాగా.

"ఆఁ మాకు వాళ్లు బంధువుల్లే" అన్నాడు ప్రశాంత్.

"నాకూ వాళ్ళిద్దరూ బాగా తెలుసు సార్. శానా మంచోళ్లు. ఏ పండగొచ్చినా నాకేదన్నా ఇస్తదా అమ్మ. మంచిగా చూసుకుంటరు.... మరి వెళ్ళొస్తా సార్...." అంటూ అతను కదలగానే ఒక నిట్టూర్పు విడిచి ప్రశాంత్ అక్కడ్నుంచి గబగబా నడిచాడు.

అడ్డవారిన త్వరగా ఇల్లు చేరవచ్చని ముళ్ళ చెట్లున్న సన్నదారి గుండా పరధ్యాన్నంగా నడుస్తున్న ప్రశాంత్‌కి ఎవరో పట్టుకు లాగినట్ల యింది.

చుట్టూ చూశాడు, చిన్న గుడిసె. గుడిసె మొదట్లో సుమారు ముప్పై ఏళ్ళ వయస్సున్న పేదరికంలో ఉన్న యువతి నిలబడి ఉంది. నాసిరకం చీర, ముఖానికి పట్టించిన పౌడరు, చౌకరకం లిప్‌స్టిక్ వీటితో పాటు పెదవులమీద అంటించుకున్న చిరునవ్వు. ఆమెను చూడగానే ఏదోలాంటి భావం కలిగింది ప్రశాంత్‌కి. నన్ను కాదన్నట్లు బయల్దేరా డతను. కానీ, ఆమె మళ్ళీ పిలిచింది.

ఒక పక్క స్వప్న రగిల్చిన వేడి, మరోపక్క సాయంత్రం అవుతున్నా, తగ్గని సెగ, లోపల దాహం- పోనీ కాసిని మంచినీళ్ళైనా తాగినట్లుంటదని ఆమె గుడిసెవైపు నడిచాడు. ఆమెవైపు ఏమిటి ఎందుకు పిలిచావన్నట్లు ప్రశ్నార్థకంగా చూశాడు.

"ఒక్క అయిదు నిమిషాలు లోపలికి వచ్చి వెళ్ళండి" చిరునవ్వు తో మర్యాదగా పిలిచిందామె.

స్వప్నతో తప్పుచేశాడు ప్రశాంత్. చేసింది తప్పు అని తెలుసు.

కానీ, ఏదో బలహీనత అతనితో ఆ తప్పు చేయించింది. దానికితోడు స్వప్న బాగా రెచ్చగొట్టడం అగ్నికి ఆజ్యం పోసినట్లైంది.

ఇప్పుడు ఈ ఆడపిల్ల పిలుస్తోంది. ఇలాంటి వ్యవహారాలు చదవడమేగానీ, అనుభవం లేదు.

"నాతో ఏం పని?" అన్నాడు ముఖం చిట్లించుకొని.

"మీతో నాకు పనుంది. నాతో మీకు పనుంది" అంది అదే చిరునవ్వుతో. అంటూనే అతని చేయందుకుని లోపలికి దారితీసింది. ఎవరైనా చూస్తున్నారేమో అన్న భయంతో అటూ ఇటూ చూశాడు.

గుడిసె పేదరికానికి ప్రతీక అయితే లోపలకూడా పేదరికం తాండవిస్తూనే ఉంది. ఓ నులకమంచం, పాత దుప్పటి, ఇంకా ఏవో పాత సామాన్లున్నై.

అతన్ని మంచంమీద కూర్చోబెట్టి పక్కనే ఆమె కూర్చుంది. చాలా మొహమాటంగా ఉంది ప్రశాంత్‌కి.

"నన్ను పంకజం అంటారు. నాకు చాలా ఆకలిగా ఉంది బాబూ! అన్నం తిని రెండు రోజులైంది. ఇవాళకూడా తినకపోతే శోషవచ్చి పడిపోవడం ఖాయం." చిత్రంగా ఆశ్చర్యంగా చూశాడు ప్రశాంత్ పంకజం వైపు.

"అవును బాబూ! నా ఆకలి తీరాలంటే నాకున్న మార్గం ఇదొక్కటే" అంటూ నిస్సంకోచంగా తన శరీరాన్ని అతని కిచ్చివేసింది.

నిర్ఘాంతపోయి తేరుకునేలోపల ఆమె అతని కౌగిట్లో ఉంది. స్వప్న దగ్గర వేడెక్కిన ఒళ్లు పంకజం కౌగిట్లో చల్లారింది.

స్వప్న కౌగిట్లో ఉన్నప్పుడు ఏదో భయం, ఆందోళన, ఎవరైనా వస్తారేమో అన్న జంకు ఉండేది. కానీ, అదేం చిత్రమో పంకజం పరిష్వంగాన్ని నిశ్చింతగా అనుభవించాడు ప్రశాంత్. ఆ తేడా ప్రస్ఫుటంగా తెలిసిందతనికి.

ఒళ్లు అమ్ముకుంటే కానీ కడుపు నిండని పంకజాన్ని చూస్తే జాలేసింది ప్రశాంత్‌కి. స్వప్ననీ, పంకజాన్నీ పోలికలోకి తేకుండా ఉండటం సాధ్యం కాలేదు. అందులో ఒకరు ఆనందానికి తనను ఆశ్రయిస్తే మరొకరు కడుపుమంట చల్లార్చుకోవడానికి తన దగ్గరి కొచ్చారు.

ప్రశాంత్‌కి పంకజం జీవితాన్ని గురించి ఎన్నో ప్రశ్నలు అడగాలనుంది. కానీ, ఏమీ అడగలేకపోయాడు. అన్నీ కంఠంలోనే ప్రశ్నలుగా ఉండిపోయినై. "పంకజం తనకు కావలసింది ఇచ్చింది తాను పంకజానికి కావలసింది ఇచ్చాడు." జేబులోంచి యాభై రూపాయల కాగితం తీసి ఆమె కందిస్తూ అనుకున్నాడు.

గుడిసెలోంచి బయటికి వచ్చి గబగబా మెయిన్ రోడ్డుకి నడిచాడు ప్రశాంత్.

* * *

ఎక్కడి నుంచో ఓ ఎర్రటోపీ వచ్చాడు హఠాత్తుగా.

"ఏయ్ పంకజం- ఇయ్యాల నీ పంట పండినట్టుందే" అన్నాడు వంకరగా నవ్వుతూ.

పంకజం గుండె జారిపోయింది.

"రెండు రోజుల్నుంచి తిండి లేదు-ఇవాల్టికి నన్ను వదిలెయ్, వ్యాపారంకూడా లేదు." బతిమాలే ధోరణిలో అంది పంకజం.

"నా కంట్లో కారం కొట్టాలనుకుంటున్నావా? నీ దగ్గర్నుంచి బయటికి పోయినోణ్ని చూసిన.... నన్నెందుకు బుకాయిస్తవ్? తియ్యి డబ్బులు" అని దబాయిస్తూ పైటకొంగు పట్టుకుని లాగి, ఆమె జాకెట్లో దాచిన 50 రూపాయలు తీసుకున్నాడు. "థాంక్స్. పంకజం. ఇంక వారం దినాలదాకా రాను. మా పెద్ద పిల్ల పెద్దమనిషయ్యింది. ఇంట్లో చానా కర్చున్నది.... మరి వస్త.... అంటూ వెళ్ళిపోయినాడు.

పంకజానికి కళ్ళల్లో కన్నీటిపొర. "అవును. నీ కూతురు పెద్ద మనిషి అయితే ఒళ్ళమ్ముకున్న నాడబ్బు పనికొస్తది. వారం రోజులు కష్ట పడ్డా నాకంత డబ్బు రాదు. మాలాంటి వాళ్ళమీద పడి లాక్కొని ఏం బాగుపడ్తారో...." ఆవేదన మధ్య తిట్ల దొంతర....

ఆలోచనలో, బాధలో ఉన్న పంకజం బుజంమీద ఆ కనుచీకట్లో ఎవరిదో చెయ్యి- ఆ చేతిలోంచి భుజం మీదుగా గాలి కెగిరిన వందరూపా యల నోటు మాత్రం కనబడింది. అటూ ఇటూ పరుగెత్తి కాళ్ళ కడ్డ మొచ్చిన కుండనో పక్కకు తన్ని ఆ నోటు చేజిక్కించుకుంది:

ఆ వచ్చిన వ్యక్తి ఆమెను ఒడిసి పట్టుకుని ఆమె వలువలు ఒలిచే
శాడు. వందరూపాయల సంబరంలో ఓ బొమ్మలా అతనికి అనుగుణంగా
కదులుతోంది పంకజం.

తన భర్తకోసం ఎదురుచూస్తున్న స్వప్నకి తెలియదు-అతను పంక
జం కౌగిట్లో అనుభూతులు పొందుతూ అక్కడ సుఖాన్ని కొనుక్కుంటు
న్నాడని.

(ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక 21-5-1986)